

ఎర్రవల్లిలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఎర్రవల్లిలో హరీశ్‌రావుకు ఘన స్వాగతం

మర్కూక్ పెట్రోల్ బంకు వద్ద హరీశ్‌రావుకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

మర్కూక్, జూన్1: మండలంలోని ఎర్రవల్లిలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయంలో ఆదివారం జరిగిన విగ్రహప్రతిష్ఠాపనలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ పూజారులు హరీశ్‌రావుకు శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు.

తమ్ముళ్లు బాగున్నారా..

మర్కూక్ పెట్రోల్ బంకు వద్ద హరీశ్‌రావుకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. కాన్వాయ్ దిగిన హరీశ్‌రావు నాయకులు,కార్యకర్తలను చూసి బాగున్నారా తమ్ముళ్లు అని ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాండుగౌడ్,మాజీ జడ్పీటీసీ మంగమ్మారామచంద్రం, కృష్ణాయాదవ్,మ్యాకల కనకయ్య, సంతోష్‌రెడ్డి,మంద బాల్‌రెడ్డి,మాజీ సర్పంచులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కమనీయం..వేంకటేశ్వరస్వామి కల్యాణం

కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 1: మద్దూరు మండలం గాగిళ్లాపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు తాటికొండ ఆగాచారి, అజయ్‌చారి వైదిక నిర్వహణలో ఉదయం దేవతామూర్తులకు పంచామృతాభిషేకాలు, గణపతి, ఆంజనేయస్వామి, శ్రీదేవి, భూదేవి, నారాయణ హోమం, పూర్ణాహుతి జరిపించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ, మహాఅన్నదానం చేశారు. సాయంత్రం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణోత్సవానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాసవి పరపతి సంఘం ఎన్నికలు

నూతనంగా ఎన్నికైన వాసవి పరపతి సంఘం సభ్యులు

చేర్యాల, జూన్1: చేర్యాల పట్టణంలోని వాసవి గార్డెన్‌లో తడక లింగమూర్తి, ఉప్పల నర్సింహులు, వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం వాసవి పరపతి సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా మంచాల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల నాగరాజు, కోశాధికారిగా తేరాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా యంసాని లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా యంసాని అశోక్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పరపతి సంఘం సభ్యులను సన్మానించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

సిద్దిపేట అర్బన్, జూన్ 1 : మండలంలోని మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 1994-95 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. నాటి టీచర్లు చెన్నయ్య, శ్రీధర్, రఘుపతిరెడ్డి, ఆంజనేయులు, సత్యనారాయణ, లక్ష్మాణాచార్యులు, లక్ష్మారెడ్డి, ఫకృద్దీన్, ప్రేమలత, జాబిన సుల్తానా, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న కృష్ణయాదవ్

మర్కూక్,జూన్1: మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన బక్కల ఎల్లయ్య సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆదివారం ఆయనకు రూ.42000 వేల చెక్కును ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు కృష్ణయాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాయత్రీబాల్‌నర్సయ్య,మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు,సంతోష్‌యాదవ్, మహేశ్‌యాదవ్, పడిగ వెంకటేశ్ పాల్గొన్నారు.

ఎల్లమ్మదేవస్థానం కమిటీ సభ్యులకు సన్మానం

ఎల్లమ్మదేవస్థానం ఉత్సవకమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

హుస్నాబాద్‌టౌన్, జూన్ 1: రేణుకా ఎల్లమ్మదేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులను హుస్నాబాద్ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఎల్లమ్మ దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యుడు, శాలివాహన సంఘం సహాయకార్యదర్శి బెక్కంటి రాజయ్యతోపాటు కమిటీ సభ్యులు పూదరి శ్రీనివాస్‌గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్‌గౌడ్, పూదరి నర్సాగౌడ్‌ను శాలివాహన సంఘం సన్మానించింది. కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు బీమయ్య, నాంపెల్లి సమ్మయ్య, ఉప్పుల వెంకట్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యమిస్తే ఊరుకోం

మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు గుగులోతు శివరాజు

హుస్నాబాద్‌టౌన్, జూన్ 1: ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకంలో కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యమిస్తే ఊరుకునేదిలేదని సీపీఎం నియోజకవర్గ నాయకుడు గుగులోతు శివరాజు హెచ్చరించారు. హుస్నాబాద్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయాల్సి ఉండగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతోనే ఇందిరమ్మ ఇండ్లజాబితా ప్రకటించారని ఆయన ఆరోపించారు. పేదలకు పథకాలు అందకుండా చేయడమే ప్రభుత్వ విధానమా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో సైతం నిరుద్యోగులకు చోటు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు సూచించిన పేర్లతోనే జాబితా రూపొందిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి విధానాలకు స్వస్తిపలకాలని లేనిపక్షంలో పేదలతో కలిసి ఆందోళనకు దిగుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో సీపీ ఎం నాయకులు రాజునాయక్, భూక్యా భాస్కర్, జి. రాజు పాల్గొన్నారు.

మట్టిదందాపై విచారణ చేపట్టాలి



సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు

బీఆర్ఎస్ కౌన్సిలర్ల డిమాండ్

సిద్దిపేట అర్బన్, జూన్ 1 : గణపతి కుంటలో అక్రమంగా మట్టిని అమ్ముకుంటున్న వారిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సిద్దిపేట పట్టణ కౌన్సిలర్లు కెమ్మసారం ప్రవీణ్, ఎడ్ల అరవింద్‌రెడ్డి, సద్ది నాగరాజురెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతుల పేరు చెప్పి అక్రమంగా కాంగ్రెస్ నాయకులు మట్టిదందా కొనసాగిస్తున్నారని, అధికారం ఉందని అడ్డదారిలో సంపాదించడమే కాంగ్రెస్ నాయకుల పనిగా మారిందన్నారు. మైనంపల్లి హనుమంతరావు వచ్చి ఇదే ట్రైనింగ్ ఇచ్చి వెళ్తున్నాడా అన్నారు. అధికారులు ఏకపక్షంగా వ్యవహరించవద్దని, అధికారం ఎవరి సొంతం కాదని, ప్రభుత్వ ఆస్తులను రక్షించే బాధ్యత మీకు లేదా అన్నారు. గణపతి కుంటలో మట్టి తవ్వకాలకు ఎలా అనుమతి ఇస్తారని, మొదటి నుంచి గణపతి కుంటను కబ్జా చేయడానికి చూస్తున్నారన్నారు. అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్న వారిపై కలెక్టర్ విచారణ చేపట్టి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. బాధ్యులైన మైనింగ్, ఇరిగేషన్ అధికారులపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. కేసులు నమోదు చేసే వరకు బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, అవసరమైతే కౌన్సిల్‌లో తీర్మానం చేసి పంపుతామన్నారు. మంత్రులతో మాట్లాడి సిద్దిపేట అభివృద్ధికి నిధులు తీసుకురాకుండా కాంగ్రెస్ కౌన్సిలర్లు తమ సొంత నిధులు సమకూర్చుకునే పనిలో పడ్డారన్నారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కౌన్సిలర్లు సోయితప్పి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గణపతి కుంటను సుందరీకరణ చేసి అభివృద్ధి చేయాల్సింది పోయి అందులోని మట్టిని కౌన్సిలర్ శ్రీదేవి బుచ్చిరెడ్డి ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం మానుకొని కాంగ్రెస్ కౌన్సిలర్లు సిద్దిపేట అభివృద్ధికి నిధులు తీసుకురావాలన్నారు. సిద్దిపేటపై చిత్తశుద్ధి ఉంటే నిలిచిపోయిన పనులకు నిధులు తీసుకువచ్చి వాటిని పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన పొన్నం ప్రభాకర్ మంత్రిగా ఉండి జిల్లా కేంద్రానికి తీసుకువచ్చిన నిధులు ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు. సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆగడాలు పెరిగిపోయాయని, వారి ఆకృత్యాలను ఆధారాలతో సహా త్వరలోనే బయటపెడుతామన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నిర్వహించే డిగ్రీ కళాశాల మైదానాన్ని ఎగ్జిబిషన్‌కు అద్దెకు ఇచ్చి క్రికెట్ ఆడే స్టేడియంలో అవతరణ దినోత్సవాన్ని ఏర్పాటు చేసి ధ్వంసం చేయడం ఏమిటని ప్రశ్నించారు. కౌన్సిలర్లు సుందర్, మల్లికార్జున్, నాయకులు తిరుమల్‌రెడ్డి, అరవింద్, సాయి ప్రేమ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

గంగరేగు చెట్టు ఆవరణలో భక్తుల సందడి

చేర్యాల, జూన్ 1 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. మల్లన్నస్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో శైవక్షేత్రం పులకరించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.కొమురవెల్లి క్షేత్రానికి 20వేల మంది భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయ ఈవో ఎస్.అన్నపూర్ణ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామివారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగుచెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టిపాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు.మరికొందరు రాతిగీరల వద్ద ప్రదక్షిణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. భక్తులకు మల్లన్న ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు, కొమురవెల్లి ఎస్సై రాజు,సిబ్బంది సేవలందించారు.

గోశాలలో గోవులను పరిశీలిస్తున్న మల్లన్న ఆలయ ఈవో అన్నపూర్ణ

గోశాను సందర్శించిన ఈవో

దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం మల్లన్న ఆలయ ప్రాంగణంలోని తోటబావి వద్ద ఉన్న గోశాలను మల్లన్న ఆలయ ఈవో ఎస్.అన్నపూర్ణ సందర్శించారు. ఈ సందర్భంగా గోవుల సంరక్షణకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సీవిల్ ఏఈ సతీశ్, జూనియర్ అసిస్టెంట్ మధుకర్, సార్ల విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

హుస్నాబాద్‌టౌన్: బోనాలతో అమ్మవారి దర్శనానికి వస్తున్న మహిళలు

హుస్నాబాద్‌టౌన్, జూన్1: హుస్నాబాద్ రేణుకా ఎల్లమ్మదర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఉత్సవాలు ప్రారంభమై ఇరవై రోజులు గడుస్తున్నప్పటికీ భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. హుస్నాబాద్ పట్టణంతోపాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో అమ్మవారి దర్శనానికి గంటలతరబడి భక్తులు క్యూలో వేచి ఉండాల్సి వచ్చింది. పైగా పట్నాలు వేసేందుకు చాలా సేపు వేచి చూశారు. అమ్మవారికి ఒడిబియ్యం చీర, గాజులు సమర్పించి వేడుకున్నారు. అనంతరం భక్తులు ఆలయ ఆవరణలోనే వంటలు చేసుకుని భోజనాలు చేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

నిత్యాన్నదానానికి విరాళం అందజేస్తున్న లతారాజిరెడ్డి దంపతులు

చేర్యాల, జూన్ 1 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి సన్నిధిలో నిర్వహించే నిత్యాన్నదాన వితరణ పథకానికి గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్‌కు చెందిన చందా లతారాజిరెడ్డి దంపతులు రూ.50,116 ఆదివారం ఆలయ పర్యవేక్షకుడు శ్రీరాములుకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

మల్లన్నను దర్శించుకున్న అందెశ్రీ

కొమురవెల్లి మల్లికార్జునస్వామిని జయజయహే తెలంగాణ గేయ రచయిత, కవి అందెశ్రీ దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అందేశ్రీకి స్వామి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు.

సామాజికసేవపై యువత దృష్టిసారించాలి

అఖిలరాజ్ ఫౌండేషన్ ప్రారంభోత్సవంలో అంబర్‌పేట, మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల డీసీపీ మధుకర్‌స్వామి

దుబ్బాక,జూన్1: యువత సామాజిక సేవపై దృష్టి సారించి పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని అంబర్‌పేట, మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల డీసీపీ మధుకర్‌స్వామి సూచించారు. ఆదివారం దుబ్బాకలో వైశ్య భవన్‌లో అఖిలరాజ్ ఫౌండేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ కోసం ఎస్సై సత్యానారాయణ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఫౌండేషన్‌కు స్థానిక వ్యాపారవేత్త చింతరాజు తనవంతు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకుడు చింత నాగేందర్, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

రాంసాగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన గురించి వివరిస్తున్న విద్యార్థి తండ్రి

కొమురవెల్లి, జూన్ 1 :ప్రభుత్వ పాఠశాలలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తున్నదని మండల విద్యాధికారి రమేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని రాంసాగర్‌లో పాఠశాల విద్యార్థుల సంసిద్ధతపై సమావేశం నిర్వహించారు. గ్రామం నుంచి ప్రైవేట్ పాఠశాలకు వెళ్తున్న 14 మంది విద్యార్థులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యబోధన గురించి వివరించారు. పాఠశాల శాశ్వత దాత రామేశ్వర్‌రెడ్డి ప్రింటర్‌ను బహూకరించారు. స్థానికుడు మహేశ్ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేశాడు. అనంతరం నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీవో నంబర్ 8ని సవరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న గోపాలస్వామి

చేర్యాల, జూన్ 1 : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతూ జీవో నంబర్ 8ను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం దానిని సవరించి 2024 జూలై నుంచి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశాడు. ఆదివారం చేర్యాల పట్టణంలో అంగన్‌వాడీ యూనియన్ చేర్యాల ప్రాజెక్టు సమావేశం వీరమణి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి జీవోను విడుదల చేసిందన్నారు. కానీ ఆజీవోలో ఎప్పటి నుంచి అమలు చేయాలో లేదన్నారు. 2024 జూలై 1 నుంచి 10వేల మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు రిటైర్మెంట్ అయ్యారని,అలాంటప్పుడు జూన్ నుంచి అమలు చేస్తామంటే సరికాదని తెలిపారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ, సీఐటీయూ నాయకులు రవికుమార్, ఇప్పకాయల శోభ. అమ్ముల బాలనర్సయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

బీఎండబ్ల్యూ కారు కొనివ్వలేదని యువకుడి ఆత్మహత్య

జగదేవ్‌పూర్,జూన్ 1: బీఎండబ్ల్యూ కారు కొనియ్యలేదని పురుగుల మందు తాగిన యువకుడు దవాఖానలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని చాట్లపల్లిలోచోటుచేసుకుంది. జగదేవ్‌పూర్ ఎస్సై చంద్రమోహన్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొమ్మ కనకయ్య రెండో కుమారుడు బొమ్మ జానీ(21) వ్యవసాయ పనుల్లో సాయం చేస్తాడు. తనకు బీఎండబ్ల్యూ లేదా బెంజ్ కారు కొనివ్వాలని రెండు నెలలుగా ఒత్తిడి తెస్తున్నాడు. వ్యవసాయం చేసుకుని జీవనం కొనసాగించే మనకు అంత స్థోమత లేదని కుమారుడిని బుజ్జగిస్తూ వచ్చారు. కారు కోసం మూడు రోజులుగా బెదిరింపులకు దిగడంతో జానీని అతడి అన్న సిద్దిపేటకు తీసుకెళ్లి స్విఫ్ట్ డిజైర్ కారు కొనిస్తామని చెప్పి నచ్చజెప్పాడు. తనకు స్విఫ్ట్ కారు వద్దని, బీఎండబ్ల్యూ కారు కావాలని మంకుపట్టుపట్టాడు. వాళ్లు తమ వల్ల కాదని చెప్పడంతో మనస్తాపానికి గురై శుక్రవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు గజ్వేల్ సర్కారు దవాఖానకు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో ఆర్‌వీంఎం దవాఖానకు తరలించారు. రెండు రోజులు చికిత్స పొందిన అతడు శనివారం రాత్రి పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉద్యోగ విరమణ పొందిన ఈవోకు సన్మానం

విశ్వనాథశర్మ దంపతులను సన్మానిస్తున్న కొమురవెల్లి అర్చక బృందం

చేర్యాల, జూన్ 1: నాచారం లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన ఈవోగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పార్నంది విశ్వనాథశర్మ దంపతులను ఆదివారం కొమురవెల్లి ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సుమారు 30 ఏండ్లు దేవాదాయ శాఖలో విధులు నిర్వర్తించి దేవాలయాల అభివృద్ధికి కృషిచేసి తోటి ఉద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తూ అందరివాడిగా పేరు తెచ్చుకున్న విశ్వనాథశర్మను స్ఫూర్తిగా తీసుకోవాలని అర్చకులు కొనియాడారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, బసవేశ్వర్, రేవన, సిద్ధేశ్వర్, లింగ వీరేశం పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లపై దాడిని ఖండిస్తూ నిరసన

గజ్వేల్, జూన్ 1: శుభకార్యాల్లో ఫొటోగ్రాఫర్లపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఆదివారం పట్టణంలో ఫొటోగ్రాఫర్లు ర్యాలీ నిర్వహించారు. ఇటీవల మెట్‌పల్లిలో జరిగిన దాడిని నిరసిస్తూఫొటోగ్రాఫర్లు ఆందోళన చేపట్టారు. దాడులకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు సంఘం అధ్యక్షుడు మహేశ్, ఉపాధ్యక్షుడు కరుణాకర్, కోశాధికారి స్వామి, సహాయ కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

సేవా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులు

సిద్దిపేట అర్బన్, జూన్ 1 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పోలీస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా, సేవా పతకాలను ప్రకటించింది. ఈ మేరకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీసీఆర్‌బీ హెడ్ కానిస్టేబుల్ మహ్మద్ మిస్బాఉద్దీన్‌కు ఉత్తమ సేవా పతకం రాగా.. చేర్యాల సీఐ శ్రీను, సిద్దిపేట మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ.బి దుర్గ, సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై వి.రఘు సేవా పతకాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సీపీ అనురాధ ఉత్తమ సేవా, సేవా పతకాలు పొందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు.

నేడు బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో వేడుకలు

- బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలి
- జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, జూన్ 1 : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పొన్నాల వద్ద గల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం జెండా ఆవిష్కరణ ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తామని జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, విద్యార్థి యువజన విభాగం నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

హుస్నాబాద్‌టౌన్, జూన్ 1: బస్సులో ప్రయాణికుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఆర్టీసీ సిబ్బంది తిరిగి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. కోహెడ మండలం సముద్రాలకు చెందిన చెంచు లక్ష్మణ్ ఆదివారం సిద్దిపేట నుంచి సముద్రాలకు వస్తూ ఆర్టీసీ బస్సులో సెల్‌ఫోన్ మర్చిపోయాడు. ఈ విషయాన్ని గుర్తించిన బస్సు కండక్టర్ హుస్నాబాద్ ఆర్టీసీ బస్‌స్టేషన్ కంట్రోల్‌రూమ్‌లో సెల్‌ఫోన్‌ను అప్పగించాడు. దొరికిన సెల్‌ఫోన్ విషయాన్ని లక్ష్మణ్‌కు సమాచారం అందించి తిరిగి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. ఇందులో సిబ్బంది లకావత్ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

సిద్దిపేట టౌన్,జూన్ 1 : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని సీడ్స్, ఫిర్టిలైజర్‌దుకాణాలను వ్యవసాయ అధికారులతో కలిసి ఆదివారం ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులు విక్రయించి రైతులను మోసం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎరువులు, విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలన్నారు.కార్యక్ర